2. తన మహిమను బలమును - దైవత్వము తగ్గించుకొని వడి - యప్పుడు తన సేవకుండని మదిఁదలపోయని - తగు నీతిని గనుఁడీ = క్రీస్తుండును - బాప్తి స్తు దు యోహానునిచే - మునుకొని యోర్దాన్నదిలో - ముంచుటగని ॥రండి॥

3. మురియుచు క్రీస్తువు యోర్దాన్నదిలో - ముంచబడినరీతి - నిప్పుడు - గరిమెతో క్రీస్తుని నమ్మిన జనములు - గైకొనుటది నీతి = మరువక - స్థిరముగ మీ మనముల నెల్ల -ప్పుడు నరమరవిడి క్రీస్తుని తగఁజేర ॥రండి॥

4. తల్లులు తమ బిడ్డల - కాశీర్వాదము లిమ్మని తేగా - నప్పుడు - చల్లగ బాలుర కాశీర్వాద మెసఁగె ప్రభు విదిగాక = క్రీస్తుఁడు - తొల్లి జనములకు ముంచడ మిచ్చిన - టెల్ల విధులలేదు వేదమున ॥రండి॥

5. అందుచేత వేదమున - బాప్తిస్తుండనఁబడె యోహాను - ఇప్పుడు పొందుగ ముంచువారు బాప్తిస్తులు పొసగగ సరిగాను - మీరలు - నందఱు విన సత్య వేదవాక్యము - సందియములు విడి సాగి వేగమున ॥రండి॥

# ప్రభురాత్రి భోజనము

## 276 ప్రభురాత్రి భోజనము కొరకు సిద్ధపడుట

రా - ఆనందభైరవి (చాయ : ఓ మా తండ్రి) తా - ఏక

మనస! యాత్మ! తేజరిల్లుమా - యలంకరించు - కొనుము పాప మంత వీడుమా = వినుము నేఁడు యేసు నీకు - ఘనముగాను విందుఁ జేసి - నినుఁ దలచి చేరవచ్చె - ఘనుని వెల్గులోని కేగుము ॥మనస॥

1. హృదయ మనెడు తలుపుఁ దట్టుచుఁ - ప్రభు యేసు నిలచి - సదయుఁ డిదిగో నిన్నుఁ బిలుచుచు = ఎదురు జూచుచుండు విభుని - పదయుగమున కెరగి మ్రొక్కి - ముదముతోడఁ జేర్చుకొనుము - సదముల మగు ప్రేమఁ జూపి ॥మనస॥

2. ధరను సర్వ శ్రేష్ఠ భాగ్యముల్ - వరములును ధనము - నరులు బొందు చుందు రుచితము = పరమ రక్షకుం డొసంగు - వరశరీర రక్తములకు ధరణి రత్న రాసులైనఁ - జాలువా మరేవి యైన ॥మనస॥



3. ఎందుఁ గానరాని ప్రేమను - జూపించి నీకై - పొందుగాఁ దన ప్రాణ మిచ్చెను = చిందిన రక్తమును యాగ - మంది నట్టి శరీరంబు - నందముగను రాత్రి భోజ - నంబు నందు సిద్ధపరచె ॥మనస॥

4. యేసు తనదు బల్లమీఁను - సుజీవ మిచ్చు - నెల్ల నష్టములు నశించును = భాసురముగ మోక్షమునని - వాసివై శ్రీ యేసుతోడ - యీ సుభో జనంబు దినుట - కాశీర్వాదముల నొసంగు ॥మనస॥

- రావూరి దావీదు

## 277 ప్రభువు బల్లను సమీపించు యోగ్యతకు ప్రార్థన

రా - భాగేశ్వరి తా - చతురశ్ర ఏక

ఓ దయానిలయా! ప్రభువా! మా -కున్న స్వనీతి - బలముగాక = నీ దయాహృదయంబె నమ్ముచు - నీదగు బల్లను జేరఁదెగించితి ॥మో దయా॥

1. లేదు యోగ్యత బల్లకు దిగువ - లేకిని నేరుకొనఁగనయినన్ = మాదుగతిఁ గరుణించియు నెపుడు మార్పునులేని ప్రభుండవైతివి ॥ఓ దయా॥

2. ఓ ప్రభుండా! కావున మా పా - పోద్భూతంబగు శారీరాత్మల = నీ ప్రియంబగు క్రీస్తుతనువున - నెత్తుటఁ బరిశుద్ధంబగునటుల ॥ఓ దయా॥

3. ఆయన మాలోఁబరగను మే - మాయనలో జీవింపగను = నీ యుగాం తముదాఁ క నేకత - నీతో జీవించులాగుననో ॥ఓ దయా॥

4. యుక్తముగా నాయన మాంసమును - నోరెముగా భుజియింపను దన దగు = రక్తము మేమందఱమును ద్రావను - రాగంబదరఁగ దయ చేయుము ప్రభు ॥ఓదయా॥

- మొలతాటి విద్యానందము

## 278 జీవాహారము

రా - ముఖారి (చాయ : నాకై చీలిన యుగయుగముల) తా - ఆది

జీవాహారము రమ్ము - చిరజీవాన్నము నిచ్చి - జీవిత క్షుద దీర్చుము = జీవనపథములో - చీకటి పడువేళ - జీర్ణించు కొనిపోవు - జీవితాశలఁ బెంచ ॥జీవా॥